చరిత్ర

వి. వి. న. మూర్తి

బదిలీ అయింది

దాదాపు ఏడుపుతో యింటికి చేరాడు రామచంద్రుడు కుర్చీలో కూలబడి పోయాడు. విషయం విన్న జానకి ప్రాణాలు పైనే పోయాయి

ఆ రోజు లగాయితూ వాళ్ళ యింటికి బంధువులూ, స్నేహితులూ తీర్థ ప్రజలా వస్తున్నారు పోతున్నారు

'ఎక్కడికి? కొచ్చినే!

యింకేముందర్రా! అంతా అయిపోయినట్టే! దేశంగాని దేశం! భాష గాని భాష! ఆ తిళ్ళూ మీరు తినలేరు ఆ మనుషుల్తో మీరు తూగలేరు!

మీకింతటి కష్టం వచ్చిందర్రా! –'

ఈ ధోరణిలో అడిగిన వాళ్ళూ అడగనివాళ్ళూ వచ్చి ఊదరగొట్టేస్తున్నారు

జానకి గుడ్లప్పగించి వింటోంది! గుడ్ల నీళ్ళు గుక్కుకుంటోంది! టీలు కాస్తోంది! వచ్చిన వాళ్ళకి పోస్తోంది!

మీ ఆయన్ని మా యింటికి పంపించవే! మా వియ్యంకుడి పెత్తల్లి మనవడొకాయన కొచ్చిన్లో ఉన్నాడుట అడ్రసు యిచ్చారు వెతికి యిస్తాను ఆ మనిషికి ఉత్తరం రాస్తే నా బంధో అంటూ సాయమవుతాడు–' అన్నాడు జానకి మేనమామ

రామచంద్రుడు కేంద్ర ప్రభుత్వోద్యోగి ఆఫీసర్. మూడో తరగతిలో దిగువ స్థాయి వాళ్ళకు సాధారణంగా బదిలీలు ఉండవు. ప్రధాన కార్యాలయంలో ఓ గురుద్యోగికి ఓ చిరుద్యోగి కంటిలో నలక అయాడు. ఆ చిరుద్యోగి తిక్క కుదరాలంటే అతన్ని కదిలించాలని భావించాడు ఆ కదలికను ధర్మబద్ధం చేయటానికి వరసవారీ బదిలీలు దేశప్రగతికి అత్యవసరం అన్నాడు. సంబంధింత మంత్రిత్వ శాఖలన్నీ అవును సుమా అన్నాయి ఆ విధంగా రామచంద్రుడిని విసిరేసారు

అతను తన ఆఫీసరు దగ్గరకుపోయి – "అయ్యా! మీరు చెప్పిన గీతల్లో గీసాను రాతల్లో రాసాను నోరెత్తి మాట్లాడని వాడిని పన్నెత్తి పలకరించటం రానివాడిని. వంచిన బుర్ర ఎత్తని వాడిని వినయమే భూషణంగా గల వాడిని నన్నిటుల సేయతగునా? –' అన్నాడు.

నిజమే నాయనా! మీ బోంట్ల వినయం మాకు ఉపాహారమే! అయితే మనమంతా పైవారికి కీలుబొమ్మలం! రికమెండింగ్ అథారిటీలు వేరు! అడ్మినిస్ట్రేటింగ్ అథారిటీలు వేరు! మళ్లీ నువ్వు వృద్ధుడి వయాక యీ విశాఖ వయివు వద్దువు గానిలే! యీలోగా ఏ అథారిటీకయినా నీ ఏడుపు వినపడిందా – సరే నీ అదృష్టం పలుకుతుంది! –'

ఈ ధోరణిలో ఆయన తన నిస్సహాయత వెల్లడించాడు

కొచ్చిన్ ఆఫీసు చాలా చిన్నది ఆ ఆఫీసులో ఉద్యోగులు ఎవరూ రామచంద్రుడికి గాని అతని సహోద్యోగులకి గాని తెలియదు

"ముందుగా వెళ్ళి అక్కడ జాయినవు! సెలవు పెట్టిరా! ఈలోగా యిల్లూ, పిల్లల స్కూలు సీట్లూ సెటిల్ చేసుకురా! తర్వాత వచ్చి సంసారాన్ని మోసుకుపో! –" అన్నారు మిత్రులు

రామచంద్రుడు ఆ సలహా పట్టుకుని యింటికి చేరాడు

భార్య తన మేనమామ చెప్పిన కబురు చెవిని వేసింది మర్నాడు పొద్దుటే ఆ పెద్దమనిషి యింటికి పరుగెత్తాడు

చూసావు రామచంద్రం! నువ్వెత్తి తిక్క ముండావాడివి! నీ పెళ్ళిలో నువ్వు చేసిన యాగీ ఉంది చూసావూ – అది నే మరిచిపోలేను" అంటూ ఎత్తి పొడిచాడు

రామచంద్రుడు ప్రతిదీ ఇన్‌టోటో ఒప్పేసుకున్నాడు దేన్నీ డినై చేయలేదు

"కానీ – నీ పెళ్ళాం బహుదొడ్డది! ఆ పిల్ల మొహం చూసి నీకీ సాయం చేస్తున్నాను –! రాఘవరావని – మనవాడు! అంటే మన కులం! మన భాష! మనదేశం! చూడూ – మనం పైవాళ్ళతో వ్యవహరించేటపుడు – ఎంత కాదనుకున్నా – యివ్వేనయ్యా నిన్ను పైకి లాగేవి– ! మా వియ్యంకుడికి రాస్తే ఆయన తనూ ఉత్తరం రాస్తున్నానని రాసాడు! యిదిగో! అతని అడ్రస్ కూడా రాసాడు! నేనూ ఓ ఉత్తరం రాసాను! నువ్వు నీకే సాయం కావాలో రాయి! –'

అన్నాడు – స్తోత్రాలకు పొంగే ఉబ్బులింగడిలా!

ఆపళంగా రామచంద్రుడు యింటికి పోయి ఓ పూటంతా కష్టపడి ఓ ఉత్తరం తయారు చేసాడు

ముందస్తుగా ఆ రాఘవరావూ తానూ ఏ క్రమయిన బంధువులవుతారో లెక్కలు మొదలు పెట్టాడు దాన్లో జానకీ సహకరించింది ఆ విధంగా సంబోధిస్తూ ఉత్తరం మొదలించాడు ఆ తర్వాత తామెంత 'క్లోజో' ఎస్టాబ్లిష్ చేసాడు నీవే తప్ప యితఃపరం బెరుగ – అన్న ధోరణిలో చనువు ప్రదర్శించాడు

"నా సమస్యలు మూడు (1) యిల్లు (2) పిల్లల చదువులు (3) స్టేషన్లో నన్ను రిసీవ్ చేసుకోటం – మీకు వీలయితే స్టేషన్‌కి రాగలరు నన్ను గుర్తుపట్టటాన్కి వీలుగా నా ఫోటో ఒకటి జత పరుస్తున్నాను –' అంటూ ముగించాడు.

రామచంద్రుడు తిరుగు జవాబు కోసం ఎదురు చూడటం మొదలుపెట్టాడు.

దానికి జవాబు వచ్చింది.

"మీకు యిల్లు కుదిరింది స్టేషనుకు రాగలను – మూడు వేలు కనీసం యింటికి అడ్వాన్సు తెచ్చుకోవాలి–"

రామచంద్రుడు కనిపించిన వాళ్ళందరితోనూ చెప్పసాగాడు

'చూసారాండీ! మనం మనమే! మనవాళ్ళు మనవాళ్ళే! మన భాష – మనదేనండి మాస్టారూ! మనలో మనకి ఎన్ని ఉన్నా – పైచోటికి వెళ్ళే మనవాళ్ళంతా ఒక్కటేనండి! అయినా అందులో తప్పేముందండి! – ఉండాలండి! ఆ మాత్రం కట్టు ఉండాల్సిందే!. ."

★ ★ ★

ఉదయం పది గంటల ప్రాంతంలో కొచ్చిన్లో దిగాడు రామచంద్రుడు

రాఘవరావు సులువుగానే రామచంద్రుణ్ణి గుర్తుపట్టాడు

అతన్ని ఓ హోటల్లో దింపాడు రాఘవరావు టిఫిన్లూ స్నానమూ పూర్తయాక యిద్దరూ బయల్దేరారు

'మీ యింటి ఓనర్! 'ఉన్ని కృష్ణన్!''

ఉన్నికృష్ణన్ పొట్టిగా బందోబస్తుగా ఉన్నాడు కళ్ళు ఎర్రగా ఉన్నాయి. అతను మాజీ సైనికుడు

'తుపాకుల గురించి కబుర్లు చెబుతాడు! కంగారు పడకండి! వంటవాడిగా పని చేసాడు. మేకలు కోసుకు బతికాడు. చూసారు కదా! అలాంటాడు యింత యిల్లు కట్టాడు! దీన్ని బట్టే వీణ్ణి అంచనా వేయొచ్చు – అన్నాడు తెలుగులో రాఘవరావు

ఉన్ని ఏదో అన్నాడు రాఘవరావు మలయాళంలో జవాబిచ్చాడు దాంతో రామచంద్రుణ్ణి చూసి బిగ్గరగా నవ్వటం మొదలుపెట్టాడు మనిషిని చూసే సగమయిపోయాడు రామచంద్రుడు రాఘవరావు మాటల్తో నోరు పోదారిపోతే ఉన్ని నవ్వుతో కరచరణాలు ఆడటం మానేసాయి.

ఉన్నికి ముక్కల యింగ్లీషు మాత్రమే వచ్చు

నలభై ఏళ్ళ బట్టి తెలుగు నేలలో పెరిగి తెలుగు గాలి పీల్చి తెలుగు తిండి తింటూన్న రామచంద్రుడికీ యింగ్లీషు అంతంత మాత్రమే వచ్చు

వాళ్ళిద్దరూ మలయాళంలో మాట్లాడేస్తూ ఉంటే రామచంద్రుడు నోరప్పగించి చూస్తూ ఉండిపోయాడు

ఇంతలో ఓ అమ్మాయి కాఫీల ట్రే తో వచ్చింది

టీక్ టీక్ అన్నాడు ఉన్ని

ట్రేలో కప్పు తీసుకుంటూ – 'నామ్ కహాఁ?' అన్నాడు రామచంద్రుడు టీ అందిస్తున్న పాపకి గాని, ఉన్నికృష్ణన్‌కి గాని ఏమీ అర్థం కాలేదు

రామచంద్రుడు సిగ్గుపడుతూ – నేమ్ షీ వాట్?'

ఉన్ని బిగ్గరగా నవ్వి – 'డాటర్ . డాటర్. మీనూ'

'షీ గుడ్ అచ్చా. బహుత్ నైస్ '

ఇంటి యజమానిని సంతృప్తి పరచటమే సుఖ జీవితానికి ప్రథమ సోపానమనీ – అది టినెంట్ దాలూకు పవిత్ర కర్తవ్యమనీ – విశాఖపట్నంలో పదిహేడేళ్ళ అద్దెకొంపల అనుభవంలో అతను నేర్చాడు·

సీ హవుస్" అంటూ తీసుకెళ్ళాడు ఉన్నికృష్ణన్

వెనకాల నడుస్తూ – "మీరేం మాటాడకండి! మీకు తెలీదు! అమ్మో! యీ మలయాళీలు మాయల మరాటీలు–"

బుద్ధిగా బుర్ర ఊపాడు రామచంద్రుడు. యిల్లు చిన్నది. వసతులన్నీ ఉన్నాయి. ప్రస్తుతం ఖాళీగా లేదు.

"వెన్ వేకెంట్?"

"–ష్! మీరు మాటాడొద్దన్నానా?" రాఘవరావు గసిరాడు నవ్వుతూ.

"వెన్ యూ కమ్?" అన్నాడు ఉన్ని.

యిల్లు కుదిరిందని రాఘవరావు రాయగానే రామచంద్రుడు రిజర్వేషన్ కుటుంబానికంతటికీ చేయించేసాడు. ఆ డేటూ ట్రైనూ చెప్పాడు.

"– మీరు స్టేషనుకు వస్తారు గదా" అన్నాడు రామచంద్రుడు.

"భలేవారే! ఎందుకు రాను?" నవ్వుతూ అన్నాడు రాఘవరావు.

ఆ తర్వాత మరికొంతసేపు అతనూ ఉన్నీ మలయాళంలో ఏదో అనుకున్నారు. రాఘవరావు రామచంద్రుడిని పక్కకు తీసుకెళ్ళి మూడు వేలు యిమ్మన్నాడు. ఆ సొమ్ముతో ఉన్ని దగ్గరకు వెళ్ళి మాట్లాడి వచ్చాడు.

తర్వాత హొటలుకు వచ్చే దాకా ఉన్నిని తిడుతూనే ఉన్నాడు రాఘవరావు. "పరమ కర్కోటకుడు! వీడనేగాదండి! యీ మలయాళీలంతా యిదే వరస! యిల్లు ఖాళీ చేయకుండానే సగం అద్దె బయానా యివ్వాలిట మన వేపు ఎక్కడా చూడలేదు గదండీ –"

తనని యింటికి రమ్మంటాడని అనుకున్నాడు రామచంద్రుడు. ఆఖరుకి అతని యింటి అడ్రస్ అడిగాడు.

"–నే వచ్చి తీసుకెళ్తానుగదండి! యీ వూళ్ళో మీరెక్కడ పాట్లు పడతారూ –" అన్నాడు రాఘవరావు.

యిద్దరూ హొటల్లో స్థిమితపడ్డాక –

"అన్నట్టు – మళ్ళీ మర్చిపోతానండీ! అద్దె మూడూ యాభై! అడ్వాన్సు మూడు వేలు యిచ్చాను! మీరొచ్చే దాకా అద్దె రెండొందలు! బ్రోకరుకి మూడు వందలు! అయిదు వందలూ నా జేబులోంచి పెట్టాను! మనలో మనకి ఆ మాత్రం ఆవకపోతే ఎలాగండీ?"

రామచంద్రుడి మనసంతా అతని పట్ల కృతజ్ఞతతో ఆర్ద్రమయిపోయింది అతని రెండు చేతులూ పట్టుకుని –

"మీలాంటి మంచి మిత్రుణ్ని పొందినందుకు ఎంతో ఆనందంగా ఉంది సార్! ముక్కూ మొహం తెలీని నేను ఓ [illegible] ముక్క రాసినందుకు యింత సహాయం చేసారు – అన్నాడు

మిగిలిన డబ్బు యిచ్చేసాడు రామచంద్రుడు

"మిమ్మల్ని మా యింటికే తీసుకెళ్ళాలి ఆవిడకి వంట్లో బాగులేదు చాలా బాధపడుతున్నాను

సాయంకాలం వరకూ అతనితో గడిపాడు రాఘవరావు

మందు అలవాటు లేదన్నాడు రామచంద్రుడు అతన్ని తీసుకోమన్నాడు రెండు టీరకాయలతో కాలక్షేపం చేసాడు రాఘవరావు స్టేషన్లో కలుసుకుందామని చెప్పుకుని విడిపోయారు

మర్నాడు రామచంద్రుడు జాయినింగ్ రిపోర్టు యిచ్చాడు

సెలవు దొరికింది తిరుగు ప్రయాణమయాడు

జానకీ రామచంద్రుడు అంత డబ్బు పోయాల్సి వచ్చినందుకు నడుములు విరగ్గొట్టినట్టయి పోయారు అంత డబ్బు పోసినా అంత సాయం దొరికినందుకు ఎంతో ఆనందించారు

"అదే తెలీని వాళ్ళయితే యింకెంత పోయాల్సి వచ్చేదో నర్రా! మనాడు మధ్య నుండి మిమ్మల్ని గట్టెక్కించాడు' తెలీని దేశం! తెలీని లోకం! ఏమయి పోదురో!" అన్నాడు రాఘవరావుని పరిచయం చేసిన మేనమామ

"అంతే మామయ్యా' అంది జానకి.

ప్రయాణం రోజు రానే వచ్చింది సామాన్లు బ్రేక్‌వాన్లో ఎక్కాయి భార్యాపిల్లలతో రామచంద్రుడు రైలు ఎక్కాడు

మద్రాసులో రైలు మారారు

గంటన్నర పైగా లేటుగా నడుస్తోందని కబురు తెచ్చాడు రామచంద్రుడు

పొరబాటున అంది జానకి – అంత లేటయితే ఆయన వస్తారో రారో!

"నీకు లోకం ఏం తెలుసునూ! యిలాంటి పరాయి చోట్ల ఓ భాష వాళ్ళు ఓ దేశం వాళ్ళు ఎంత కలిసికట్టుగా ఉంటారో! ఒకళ్ళకి ఒకళ్ళు ఎంత అవుతారో! అయినా – నాకు బుద్ధి లేదులే! ఆడాళ్ళతో అన్నీ చెప్పగూడదు! తోక తొక్కిన తాచులా లేచాడు

ఈ ధోరణిలో విరుచుకు పడిపోతున్న రామచంద్రుడిని చూసి జానకి బిత్తరపోయింది కంపార్టుమెంట్లో ఎవరూ తెలుగువాళ్ళు ఉండర్లే – అని సర్దుకుంది అయితే అతను అంతలా ఎందుకు కోప్పడుతున్నాడో ఆవిడకి బొత్తిగా అర్థం కాలేదు

మరో అరగంట వరకూ మరో తెలివి తక్కువ ముక్క అనలేదు జానకి. రామచంద్రుడు శాంతించాక అంది

"అవునండీ! నాకు తెలీకడుగుతానూ – ఆయన ఓ వేళ రాలేదనుకోండి – మీరు ఆ యిల్లు గుర్తు

ఇటీవల హైదరాబాదు, త్యాగరాయ గానసభలో వంశీ ఆర్ట్సు థియేటర్స్ ఆధ్వర్యంలో కూచిపూడి నాట్య ప్రదర్శన యిచ్చిన "నాట్యమయూరి", "రాజ నర్తకి", "నృత్యకళారత్న" మద్దాలి అపర్ణ శివతాండవ దృశ్యం.

బదిలీ

పట్టగలరా?"

వెంటనే నాలిక కరుచుకుంది

ఈ మారు రామచంద్రుడు నిప్పు తొక్కిన కోతిలా ఎగిరాడు

"అనుమానాలు ముందు పుట్టి ఆడాళ్ళు తరవాత పుట్టారుట' చిచ్చీ' చిచ్చిచ్చీ' వెనకటికెవరో శుభం పలకరా మంకెన్నా అంటే పెళ్ళికూతురు ముండ ఎక్కడ చచ్చిందని అడిగాడ్ట–

ఆ అరుపులకి జానకి యీ మారు గాభరా పడలేదు ఈ పిచ్చి మానవునికి ఆ యిల్లు గుర్తు పట్టగలనన్న నమ్మకం లేకనే యిలా ఎగుర్తున్నాడని ఆవిడ పట్టేసింది

"చాలించండి నిర్వాకం! మీకన్నా నేను లక్షరెట్లు నయం! యీ తిప్పలన్నీ పడే బదులు – చక్కగా మీ ఆఫీసులోనే ఎవరినో ఒకరిని సెలవు చేసుకొని యిల్లు జాగ్రత్తా చూసుకోవచ్చు గదా! కర్మ! కర్మ" అంది తనూ గొంతు పెంచి

వెంటనే తగ్గిపోయాడు రామచంద్రుడు–

'నేనేం చేయను జానకీ! నువ్వేగదా మీ మావయ్య దగ్గరకు పంపావూ –" అన్నాడు గాభరాగా

బయల్దేరేలోగా మూడు ఉత్తరాలు రాసాడు రాఘవరావుకి! ఒక్కదానికీ జవాబు లేదు! ఏమయినా ఒంట్లో బాగులేదో! సెలవులో ఉన్నాడో! ఎలాగయినా స్టేషనుకి వస్తాడులే – అని సరిపెట్టుకున్నాడు.

జానకి అనుమానాలన్నీ రామచంద్రుణ్ణి దొలుస్తున్నాయి అవి జానకి నోటంట వినేసరికి అగ్గిబరాటా అయిపోయాడు కార్నర్ సీట్ల కోసం పిల్లలు కలియబడి పోతూంటే వాళ్ళ మీద కలియబడి ఉతికేసాడు ట్రైన్లో ప్రయాణీకులు గాభరా పడిపోయి వాళ్ళకి కార్నర్ సీట్లు యిచ్చేసారు

కొచ్చిన్‌కి రెండున్నర గంటల లేటుగా చేరింది రైలు

పిల్లలతో సామాన్లతో ప్లాట్‌ఫారమ్ మీద దిగాడు రామచంద్రుడు ప్రయాణీకులంతా వెళ్ళి పోతున్నారు కూలీలు మూగేసి మలయాళంలో అడిగేస్తున్నారు రామచంద్రుడికి పిచ్చి ఎక్కుతున్నట్టే ఉంది

ఉన్న ఒక్క రోజులోనూ నేర్చిన 'లేంద! లేండా!' అంటున్నాడు

ప్లాట్‌ఫారమ్ ఖాళీ అయిపోతోంది! రామచంద్రుడి చేతి వేళ్ళ గోళ్ళన్నీ ఖాళీ అయిపోయాయి

వాడిన మొహాలతో పిల్లలు పెట్టెల మీద కూర్చున్నారు ఆఖరు కుర్రాడు 'ఆకలి! ఆకలి'అంటూ అమ్మ కొంగు పట్టుకుని ఏడుస్తున్నాడు రెండు తన్నులు తిన్నా వారి ఆకలి తీరలేదు

జానకి నోరు విప్పి తనకు తోచిన సలహా ఏదో చెప్పాలనుకుంటోంది భర్త వాలకం చూసి ఆవిడకి ధైర్యం కలగటం లేదు

యింతలో 'హ హ్హ హ్హ' అన్న నవ్వు' రామచంద్రుడి భుజం మీద ఎవరిదో చెయ్యి పడింది చటుక్కున వెనక్కి తిరిగాడు

ఉన్ని! అతని వెనక మీనాక్షి!

అతను ఏదో మాట్లాడేస్తున్నాడు ఒక్క ముక్క కూడా అర్థం కావటం లేదు

రాఘవరావ్ యువర్ ఫ్రెండ్? అంటున్నాడు ఉన్నికృష్ణన్

"నాటకమ్ బుర్ర ఆడిస్తూ అన్నాడు రామచంద్రుడు

కూలీలను కుదిర్చాడు ఉన్నికృష్ణన్ బ్రేక్‌వాన్లో సామాను రాలేదనీ తర్వాత బండిలో వస్తుందనీ చెప్పారు స్టేషన్లో! రామచంద్రుడు కంగారు పడ్డాడు ఉన్నికృష్ణన్ ఏదో చెపుతున్నాడు

అందరూ యిల్లు చేరారు

భార్యాపిల్లలు యిద్దరూ తమ వాటాలోకి ప్రవేశించారు స్నానాల గదిలో రెండు బాల్చీలతో నీళ్ళున్నాయి వంట గదిలో మంచి నీళ్ళున్నాయి

మీనాక్షి పిల్లలతో మాట కలిపింది తనతో తీసుకు వెళ్ళింది భార్యాభర్తలు స్నానాలు చేసారు

భోజనాలకు పిలిచింది ఉన్ని భార్య

ఆ రుచులు ఎలాగున్నా అందులో అభిమానం రుచి వాళ్ళ కడుపు నింపేసింది ఒకరి భావం ఒకరికి అందదు

ఆ తర్వాత నలుగురూ హాలులో కూర్చున్నారు.

'యూ మిస్ ఇన్ హోమ్ – మై హోమ్! –" అంటున్నాడు ఉన్ని

పెట్టిన తిండికి డబ్బులు యిమ్మంటున్నాడు కాబోలు అనుకున్నాడు రామచంద్రుడు డబ్బులు తీసి యివ్వబోయాడు

నో! నో" అంటూ ఉన్ని వారించాడు మీనాక్షిని పిలిచి ఏదో చెప్పాడు ఆమె గబగబా బయటకు వెళ్ళింది

'హ హ్హ హ్హ' అంటూ నవ్వుతున్నాడు ఉన్ని ఏదో అంటూ.

రామచంద్రుడు తమ వాటాలోకి నడిచాడు. పక్క పరిచింది జానకి అప్పటికే పిల్లలు పడుకున్నారు.

భార్యాభర్తలిద్దరూ మౌనంగా భారంగా ఎవరి ఆలోచనల్లో వాళ్ళు చతికిలబడ్డారు యింతలో తలుపు మీద చప్పుడు!

రామచంద్రుడు వెళ్ళాడు ఉన్నికృష్ణన్ ఓ టైపు చేసిన స్టాంపు కాగితాన్ని అతని చేతిలో ఉంచి – "అడ్వాన్స్ – అగ్రిమెంట్" అన్నాడు.

అతను వెళ్ళాక తలుపు వేసి వచ్చాడు.

కూడబలుక్కుంటూ చదివాడు రామచంద్రుడు.

"ఏంటి జానకీ యిది –?" గాభరాగా అన్నాడు.

"ఏం జరిగిందండీ–"

"మూడు వేలు యిస్తే రెండు వేలే అని రాసాడేంటీ ముసిలాయనా–?"

'పాపం' మంచాళ్ళు లాగే ఉన్నారండి! మనం

బదిలీ

అడక్కుండానే రసీదు యిచ్చారు! ఓ వేళ మర్చిపోయాడో ఏంటో!"

"నా బొంద మర్చిపోటం! వెళ్ళి అడిగేస్తాను–"

"బావుంది తెలివి! మన గొడవ వాళ్ళకి అర్థం కాదు! వాళ్ళ గోల మనకి తెలీదు. మీ తెలివితేటలే అంతంత మాత్రం. మధ్యలో ఉన్న రాఘవరావు గారి చేతే అడిగించటం సబవు!–"

"అంతేనంటావా!" అన్నాడు రామచంద్రుడు

"యింతకీ ఆయన ఎందుకు రాలేదో!" అంది ఆలోచనగా.

"ఏమయినా వంట్లో బావులేదేమో జానకీ! పరాయి దేశంలో మనవాళ్ళు మనకి అవకుండా పోరు. మనం ఆ మాత్రం అర్థం చేసుకోపోతే ఎలా?"

జానకి ఏదో అనబోయి యింతలోగా మళ్ళీ తలుపు మీద చప్పుడు!

మీనాక్షి నిలబడి ఉంది ఆమె వెనకాల ఓ కొత్త ముహం. దాదాపు ఉన్ని వయసే ఉంటుంది

"నా పేరు కుట్టీ ఉన్ని మా చెల్లెలి హజ్బెండ్‌గా వుంది " అన్నాడు కుట్టీ

ఆయన మాట్లాడేది తెలుగుగా గుర్తుపట్టిన రామచంద్రుడికి అంతులేని ఆనందం కలిగింది

ఉన్ని, కుట్టీ, రామచంద్రుడూ కూర్చున్నారు

కుట్టీ చాలా కాలం క్రితం హైదరాబాద్‌లో కొన్నాళ్ళున్నాట్ట తెలుగులో బాగానే మాట్లాడగలడు. ఆ తెలుగు క్రమంగా రామచంద్రుడికి అర్థమవుతోంది

ముగ్గురూ సంభాషణలోకి దిగారు.

మొత్తం సామాను వచ్చే దాకా భోజనాలు తమ యింట్లోనే చెయ్యమన్నాడు ఉన్ని దానికి డబ్బులు యివ్వబోయాడని చెప్పి – "మీ దేశంలో అలా డబ్బులు వసూలు చేస్తారా?" అని అడిగాడు ఉన్ని

లేదని జవాబిచ్చి సిగ్గుపడి పోయాడు రామచంద్రుడు

క్రమంగా సాన్నిహిత్యం పెరుగుతోందనిపించగానే అడ్వాన్సులో తేడా గురించి చెప్పేసాడు రామచంద్రుడు

ఉన్ని గాభరాగా "చచ్చు! నాకు మూడు వేలు యివ్వ లేదు! రెండు వేలే యిచ్చాడు! నా పిల్లల మీద ఒట్టు!"

అది తెలుగులో కుట్టీ వివరిస్తుంటే రామచంద్రుడికి నమ్మబుద్ధి కాలేదు అయినా నమ్మినట్టు నటించబోయాడు

కానీ – ఉన్ని దాన్ని గమనించేసాడు

"ఆ రాఘవరావు – అద్దె ఎక్కువ యిప్పిస్తానని నా దగ్గర కూడా రెండు వందలు తీసుకున్నాడు –" అన్నాడు

రామచంద్రుడు ఆశ్చర్యపోయాడు, మనసులో యింకా అనుమానాలున్నా – రాఘవరావు తనకి టోకరా ఇచ్చాడా అన్న అనుమానం వచ్చింది



ధర్మపథం



దైవం-ప్రయత్నం

ఏదైనా పని జరగాలంటే దానికి తగిన ప్రయత్నం అవసరం. ప్రయత్నం లేనిదే పని జరగదు. సింహం నిద్రలో ఉండగా ఇతర జంతువులు దాని నోట్లో తమంత వచ్చి పడవని దీనికి ఉదాహరణగా పెద్దలు చెప్తున్నారు. అలస స్వభావులైన వారు తాము సంకల్పించుకొన్న పనికి తగిన ప్రయత్నం చెయ్యకుండా "మన ప్రయత్నంలో ఏమున్నది? అంతా దైవాధీనం అదృష్టముంటే అదే జరుగుతుంది. లేకపోతే జరగదు." అని చెప్పడం పరిపాటి అయింది విచక్షణులు దైవాన్ని నమ్ముకుని ప్రయత్నాన్ని మానవద్దంటారు. ప్రయత్నించడం పురుషుని విధి. ఒక వేళ ప్రయత్నం వల్ల ఫలం ఉండకపోవచ్చును. అప్పుడు దైవానుకూల్యం లేదనీ, తమ ప్రయత్నంలో లోపం లేదనీ, కొంచెం మనస్సుకు తృప్తి అయినా కలుగుతుంది. దీని వల్ల దైవమంటే అదృష్టమనే అర్థం చేసుకుంటున్నట్లు గ్రహించవచ్చును.

శరీరం నశించినా ఆత్మ నశించదు మానవుని మరణానంతరం ఆత్మ వేరొక శరీరంలో ప్రవేశిస్తుంది. అంటే పునర్జన్మ ఉంటుందన్న మాట. ఆత్మ ఏ శరీరంలో ప్రవేశించేదీ గత జన్మలో చేసుకున్న కర్మను బట్టి ఉంటుంది. మంచి కర్మలు ఆచరించి వుంటే ఉత్తమ జన్మ కలుగుతుంది. చెడ్డ పనులు చేస్తే దానికి తగినట్లే అధమ జన్మ కలుగుతుంది. ఆయా పనులకు తగిన ఫలం గడచిన జన్మలో అనుభవించక పోయినా మరు జన్మలో అనుభవించక తప్పదు. కొందరు శ్రీమంతులయి, కొందరు దరిద్రులయి ఉండడానికీ, కొందరు ఆరోగ్యవంతులయి, కొందరు ఎప్పుడూ ఏదో రోగంతో బాధ పడుతూ ఉండడానికీ వారు వారు చేసుకున్న కర్మలే కారణమని గ్రహించాలి. "దైవబలం ఉంటేనే పని జరుగుతుంది. లేకపోతే జరగదు." అనే వారు, ఆ దైవమనేది పూర్వజన్మలో చేసుకున్న కర్మ అనే తెలుసుకోవాలి. "పూర్వజన్మ కృతం కర్మ దైవ మిత్యభిధీయతే" అని పెద్దల సుభాషితం.

అందువల్ల రాబోయే జన్మ ఉత్తమమైనదై ఉండడానికి, ఈ జన్మలో మంచిపనులు చెయ్యడం అవసరం. దాని వల్ల యీ జన్మలో కూడా నలుగురిలో నూ మంచి పేరు తెచ్చుకోవచ్చు. అందరూ మంచి పేరునే కోరుకొంటారు గదా! దానికయి మనం మేలైన – నలుగురూ హర్షించే పనులు చెయ్యడానికి ప్రయత్నించాలి. ఆ ప్రయత్నానికి దైవ బలం కూడా లభించగలదని విశ్వసించాలి.

—బులుసు వేంకట రమణయ్య

ఉన్ని లేచి లోపలికి వెళ్ళి డబ్బు తీసుకు వచ్చి అతని ముందు ఉంచి –

"మీకు నా మాటల మీద నమ్మకం లేకపోతే యీ డబ్బు తీసుకోండి–"

అతనే భాషలో మాట్లాడకపోయినా రామచంద్రుడికి అర్థం అయిపోయింది. అతని మనసులో రకరకాల భావాలు ఒక్క మారుగా చొరబడ్డాయి.

"అయామ్ సారీ! సారీ" అంటూ అతని చేతులు పుచ్చుకున్నాడు. డబ్బులు అతని చేతిలోనే ఉంచాడు.

రామచంద్రుడు మనసంతా భరించరాని అసహ్యం! జుగుప్స! ఉద్రేకం ఆపుకోలేక అన్నాడు కుట్టీతో!

"మా తెలుగు వాళ్ళంతా యింతేనండి! వొట్టి లుచ్చాలు! మాకు మేమే గోతులు తవ్వుతాం! ఛీఛీ!"

కుట్టీ నవ్వుతూంటే హేళన తొంగి చూస్తోంది.

"వాట్ వాట్"అన్నాడు ఉన్ని.

నవ్వుతూ చెప్పాడు కుట్టీ ఉన్ని రామచంద్రుడి భుజం మీద చెయ్యి వేసాడు! కళ్ళలోకి చూసాడు అవి మానవుడి నేత్రాలు! అవి ఏ భాషకూ అందని భావాలను అతి సులువుగా వ్యక్తపరిచే నేత్రాలు! మానవ నేత్రాలు!

అతను అన్నది ఏమిటో రామచంద్రుడికి వినపడుతోంది. ఆ అనుభూతి అందుతోంది. ఉన్ని మాటలు వింటూ ఉన్న కుట్టీ నవ్వు హేళనా ఆగిపోయాయి.

విషయాన్ని వివరించాడు కుట్టీ

"మిత్రమా! అతన్ని తెలుగువాడని తిట్టుకోకు! యిక్కడ తెలుగూ మలయాళమూ హిందీ తమిళమూ అని లేవు! ఉన్నదల్లా మనుషులు! ఉన్న భేదమల్లా మంచితనమూ – చెడ్డతనమూ అంతే!"

మన భాష, మన కులం, మన మతం, మనదేశం లాంటి భావాల నుంచి బదిలీ కావటం ప్రారంభించాడు రామచంద్రుడు.

లోపల కాసెట్లోంచి ముఖేష్ గొంతు వినవస్తోంది

"బస్ వోహీ అపరాధ్ మై హర్‌బార్
కరతా హూఁ!
ఆదమీ హూఁ!
ఆదమీ సే ప్యార్ కరతా హూఁ!" □